ప్రజాశక్తి
గురువారం 3 ఆగస్టు 2023 | 8 పేజీలు
ఎన్‌టిఆర్ | కృష్ణా







డిస్నీలాండ్ స్థలం వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం నేతలు బాబూరావు, రమణరావు, దుర్గారావు తదితరులు

నివాసాల మధ్య కబేళా వద్దు

- డిస్నీలాండ్ స్థలం ప్రతిపాదనపై సిపిఎం రాష్ట్ర నేత బాబూరావు
- అద్దెదారులకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని డిమాండ్

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : లక్షలాది మంది ప్రజలు నివసిస్తున్న అజిత్‌సింగ్ నగర్ ప్రాంత ప్రజల నివాసాల మధ్య కబేళా ఏర్పాటు చేయటం దారుణమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. పేదల ఇళ్ల కంటే జంతువుల వధకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. కబేళా పేరుతో డిస్నీలాండ్ స్థలాన్ని ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టేందుకు నగరపాలక సంస్థ ప్రజా ప్రతినిధులు ప్రయత్నిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని పేర్కొన్నారు. డిస్నీలాండ్ స్థలంలో కబేళా ఏర్పాటును నిరసిస్తూ, ఆ స్థలాన్ని పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జనావాసాల మధ్య కబేళా ఏర్పాటు చేయొద్దని నినదించారు. డిస్నీలాండ్ స్థలం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో బాబూరావు మాట్లాడుతూ డిస్నీలాండ్ స్థలంలో ఆధునిక కబేళా (మిగతా 6లో)

బీచ్‌ల హారం

- సముద్రతీరంలో 23 బీచ్‌లకు ప్రతిపాదనలు
- తీర ప్రాంత భూములను సిఆర్‌జడ్ నుండి మినహాయించాలని త్వరలో కేంద్రానికి నివేదిక
- పర్యావరణం దెబ్బతింటుందని నిపుణుల హెచ్చరిక



ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

అభివద్ధి పేరుతో ప్రకతి వనరులను, పర్యాటక ప్రాంతాలను ప్రభుత్వాలు ప్రైవేటుకు కట్టబెడుతున్నాయి. ఇందుకు అడ్డంకిగా ఉన్న నిబంధనలను పక్కన పెట్టడానికి చట్టాల్లోనూ అనేక మార్పులు చేస్తున్నాయి. దీనిలో భాగంగానే కష్ణాజిల్లాలోని సముద్రతీరం 110 కిలో మీటర్ల పొడవునా బీచ్‌ల ఏర్పాటుకు పర్యాటక శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తీర ప్రాంత భూములను కోస్టల్ రెగ్యులేటరీ జోన్ (సిఆర్‌జడ్) పరిధి నుండి మినహాయించాలని కోరుతూ కేంద్రానికి పంపడానికి నివేదికలు తయారయ్యాయి. ఈ భూములు సిఆర్‌జడ్ నుండి మినహాయింపు పొందితే పర్యావణ సమస్యలు పెరుగుతాయని పర్యావరణ వేత్తలు ఆందోళన చెందుతున్నారు.

మచిలీపట్నం, కృత్తివెన్ను, కోడూరు, నాగాయలంక మండలాల్లో 23 బీచ్‌లకు పర్యాటకశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. చినగొల్లపాలెం, పోడు, ఇంతేరు, ఇంతేరు 2, పార్వతీపురం, స్వర్తి, ఒర్లగొందితిప్ప, పెదగొల్లపాలెం, పెదపట్నం, బాబా, మోడీ, తాళ్లపాలెం, మంగినపూడి, సన్ రైజ్, గిరిపురం, కైలా, క్రాబ్, పల్లిపాలెం, డిస్టినీ, గోపువానిపురం, లోస్లీ, నాగాయలంక, హంసలదీవి, తపసిపూడి, మనగంగా తదితర ప్రాంతాల్లో బీచ్‌లను అభివృద్ధి చేసేందుకుగాను సిఆర్‌జడ్ నిబంధనల నుంచి మినహాయించాలని పర్యాటక శాఖ కోరుతోంది. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసే బీచ్‌లన్నీ పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతోనే ఏర్పాటు చేయనున్నారు. సిఆర్‌జడ్ జోన్ నుంచి మినహాయింపు పొందిన వెంటనే తీర ప్రాంత భూములను ప్రైవేటుకు అప్పగిండానికి, ఆయా ప్రాంతాల్లో రిసార్టులు, ఇతరత్రా నిర్మాణాలకు అవకాశం ఏర్పడుతుంది.

నిబంధనలు ఇలా

సిఆర్‌జడ్ నిబంధనల ప్రకారం సముద్రపు అలలు వచ్చే ప్రాంతానికి కిలో మీటరు వరకు ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదు. ఆక్వా చెరువులు వంటివి తవ్వకూడదు. సిఆర్‌జడ్ నిబంధనలు మడ అడవులు తొలగించకుండా ఉపయోగపడుతున్నాయి. అయితే ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఈ నిబంధనలు ఉల్లంఘించి తీరానికి రక్షణగా ఉండే మడ అడవులను తొలగించి ఆక్వా చెరువులు తవ్వారు. తీర ప్రాంత భూములు సిఆర్‌జడ్ నుండి మినహాయింపు పొందితే భవిష్యత్లో మడ అడవులు అంతరించిపోతాయని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. సముద్రపు అలల తాకిడికి అడ్డుగా నిలిచే మడ అడవులు తొలగిస్తే తుపానులు, సునామీలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తీర ప్రాంత గ్రామాలు ముంపునకు గురవుతాయని, సముద్రపు ఉప్పు నీరు భూ గర్భంలోకి చొచ్చుకు పోతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈనేపథ్యలో అభివృద్ధి ప్రాజెక్టుల ప్రతిపాదనలు చేసే ముందు పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని నిపుణులు కోరుతున్నారు.

సత్యబాబుపై వ్యాఖ్యలను

మేయర్ ఉపసంహరించుకోవాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ డిమాండ్
- క్షమాపణ చెప్పకుంటే ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరిక



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న దోనేపూడి కాశీనాథ్, చిత్రంలో బోయి సత్యబాబు, గాదె ఆదిలక్ష్మి, సూరిబాబు

ప్రజాశక్తి - విజయవాడ : సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబుపై నగర మేయర్ రాయన బాగ్యలక్ష్మి కౌన్సిల్ సమావేశంలో మాట్లాడిన మాటలు, వ్యవహరించిన తీరు ఆమె స్థాయికి తగినది కాదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అన్నారు. ఆమె వ్యవహరించిన తీరు హుందాతనంగా లేదన్నారు. మేయర్ వ్యవహార శైలి ఇలాగే ఉంటే 50వ డివిజన్ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్లో బుధవారం కాశీనాథ్, సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు మీడియాతో మాట్లాడారు. సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో అధికార వైసిపి పాలనా వైఫల్యాలను, అవినీతి అక్రమాలను, విఎంసి ఆస్తులు, సంస్థలను ప్రయివేటు వారికి ధారాదత్తం చేసే నిర్ణయాలపై సత్యబాబు నిలదీస్తున్నారనే అక్కసుతో "నిన్ను జనం ఎలా గెలిపించారు" అని మేయర్ అనడమంటే ఆ డివిజన్ ప్రజలను అవమానించడమేనని పేర్కొన్నారు. ఆమె తన (మిగతా 6లో)

పంట నష్టం గణన

- 159 హెక్టార్లలో కూరగాయ తోటలు దెబ్బతిన్నట్లు అంచనా
- 201 మంది రైతులకు రూ.23.87 లక్షలు పంపిణీకి చర్యలు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఎన్టీఆర్ జిల్లాలో దెబ్బతిన్న ఉద్యానవన పంటల గణనకు అధికారులు ఉపక్రమించారు. జిల్లాలో సుమారు 45 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలు సాగవుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలతో ఆరు మండలాల్లో సుమారు 159.10 హెక్టార్లలో కూరగాయ తోటలకు నష్టం వాటిల్లింది. సుమారు 785.50 టన్నుల కూరగాయలు దెబ్బతిన్నాయని, వీటి విలువ రూ.1.60 కోట్లు ఉంటుందని అంచనా. 201 మంది రైతులు బాధితులుగా ఉన్నారు. ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, నందిగామ మండలాల్లో ఎక్కువగాను, వత్సవాయి, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట మండలాల్లో పాక్షికంగానూ నష్టం వాటిల్లింది. ఇబ్రహీంపట్నం మండలంలో 58 మంది రైతులకు చెందిన 64 హెక్టార్లలో రూ.64 లక్షల విలువైన 320 టన్నుల పంటకు నష్టం జరిగింది. నందిగామ మండలంలో 89 మంది రైతులకు చెందిన 29 హెక్టార్లలో రూ.30 లక్షల విలువైన 148 టన్నుల పంట నీటి పాలైంది. వత్సవాయి మండలంలో 12 మంది (మిగతా 6లో)

యువకుడు ఆత్మహత్య



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని బలుసుపాడు గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన సప్లయర్ ఆత్కూరి హేమంత్ (22) రెండు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకొని జగ్గయ్యపేట పట్టణంలో అద్దెకు ఉంటున్నాడు. బుధవారం ఉదయం ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. మతుని తండ్రి ఆత్కూరి రమణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వ హాసుపత్రికి తరలించారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న షేక్ ఖాజా, తదితరులు

అసత్య ఆరోపణలు చేస్తే సహించం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తనపై అసత్య ఆరోపణలు చేస్తే ఇక ఉపేక్షించనని, చట్టపరంగా చర్యలు తీసుకుంటానని, దమ్ముంటే నాపై ఆరోపణలు నిరూపించాలని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు మాజీ డైరక్టర్ షేక్ ఖాజా హెచ్చరించారు. బుధవారం భవానీపురంలో ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం పని చేశానని, భవిష్యత్‌లోనూ ఎమ్మెల్యే వెలంపల్లి విజయం కోసం పని చేస్తానని స్పష్టంచేశారు. దాదాపు రెండున్నరేళ్లుగా ముస్లిం వెల్ఫేర్ సొసైటీ, ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ పేరుతో తనపై అనేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఇప్పటికీ ఒక్కటి నిరూపించలేకపోయారని అన్నారు. తాను ముతావలీ తరపున వక్ఫ్‌బోర్డు డైరెక్టర్‌గా మరోసారి పోటీ చేస్తానని తెలిపారు. నల్లకుంటలోని హజ్రత్ సయ్యద్ మజిలీ బాబా రహ్మాతుల్లా అలైహి అవులియా కరిం దర్గా ఉరుసు ఉత్సవాలను ఈ నెల 10, 11 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

బ్రిడ్జికి మరమ్మతులు చేయాలి



దెబ్బతిన్న బ్రిడ్జిని పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - వత్సవాయి : దెబ్బతిన్న బ్రిడ్జిని మరమ్మతులు చేయాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న లింగాల కాజ్‌వేను బుధవారం సిపిఎం మండల నాయ కులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బ్రిడ్జి రెండు రాష్ట్రాలైన తెలంగాణ – ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ఉండటం వలన దెబ్బ తిన్న తర్వాత రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని అన్నారు. ప్రయాణికులు, విద్యార్థులు, చిరు వ్యాపారులు, ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రహం చేశారు. ఈ బ్రిడ్జికి ఆనుకొని ఉన్న మంచినీటి పైపులైన్లు కూడా పగిలిపోయాయని దీంతో మంచినీటి సరఫరా లింగాల, వత్సవాయి, డబ్బాకుపల్లి, గంగవల్లి, పోచవరం, శ్రీను నాయక్ తండ గ్రామాలకు మంచినీరు నిలిచిపోయింది. ఈ వరదకు బ్రిడ్జిపై ఉన్న స్లాపు దిమ్మలు సైతం కొట్టుకుపోయాయని చెప్పారు. లింగాల సబ్ స్టేషన్‌కు కరెంటు సరఫరా నిలిచిపోయిందని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఆర్అండ్‌బి అధికారులు వెంటనే మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ పరిశీలనలో సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, మండల కమిటీ సభ్యులు తమ్మినేని రాంబాబు, కూరపాటి వెంకటి, కంచర్ల నాగరాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బిఆర్‌సిఇ అధ్యాపకురాలికి పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాల్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబిఏ విభాగంలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న జై లక్ష్మి పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు బుధవారం తెలిపారు. "కాస్ట్ ఆఫ్ క్రెడిట్ టు మెరైన్ ఫిషర్మెన్ ఇన్ ప్రకాశం డిస్ట్రిక్ట్ ఆఫ్ ఏపీ" అనే అంశంపై చేసిన పరిశోధనకు విక్రమ సింహపురి యూనివర్సిటీ కామర్స్ విభాగం వారు ఈ పిహెచ్‌డిని ప్రధాన చేశారన్నారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు



మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని, విద్యుత్ ఉద్యోగులకు 45 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని పెండింగ్‌లో ఉన్న మూడు డిఎలు విడుదల చేయాలని, చనిపోయిన కాంట్రాక్ట్ కార్మికుల పిల్లలకు ఉద్యోగాలతో పాటు బేసిక్‌ని అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు ఉద్యోగ కార్మిక సంఘాల స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం వీటిపిఎస్ వద్ద ఉదయం ధర్నా సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమాల కొనసాగుతాయని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఆగస్టు 10 నుంచి సమ్మె ఉంటుందని తెలియజేశారు. ఎఐటియుసి రాష్ట్ర నాయకులు ఏసోబ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటాన్ని స్పందించాలని డిమాండ్ చేశారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల గత 25 సంవత్సరాల పైబడిన పని చేస్తున్నారని కాంట్రాక్ట్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యోగులకు 45 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలి పెండింగ్లో ఉన్న మూడు డిఎల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పవర్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు మోదుగు మోహన్ రావు, ఏఐటీయూసీ రీజినల్ నాయకులు మల్లికార్జునరావు మాట్లాడుతూ ఎన్నికల హామీలు జగన్, స్థానిక ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్ కాంట్రాక్ట్ కార్మికులను చేస్తానన్న హామీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు విటిపిఎస్ నాయకులు వాసుదేవన్, రాజు, కొండలరావు కామేశ్వరరావు, బాబ్జి విటిపియస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు వేముల నాగరాజు రెహమతుల్లా బాబు సులేమాన్, పాపయ్య అప్పారావు, సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్ పాల్గొన్నారు.

లంక గ్రామాల సందర్శన

దశాబ్దాలు గడుస్తున్నా తీవ్ర అవస్థలు : కాంగ్రెస్

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : ఎన్నో దశాబ్దాల నుండి లంక గ్రామాలకు వెళ్లేందుకు సరైన దారి లేక పడుతున్న లంక వాసులకు శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రభుత్వాలు మారిన లంక గ్రామాల ప్రజల అవస్థలు ప్రజాప్రతినిధులు పట్టించు కోవడంలేదంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఇబ్రహీంపట్నం మండలంలో ఆయా ప్రాంతాల్లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ మాట్లాడుతూ మూలపాడు, కిలేశపురం, జూపూడి గ్రామాల నుండి మరియు మండలంలో ఇతర ప్రాంతాల నుండి వెళ్లే రైతులు మరియు లంక ప్రజలు వరదల సమయం లో వరద ఉదతి వలన లంకల వైపు వెళ్ళటానికి సరి అయిన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న దష్ట్యా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాలలో పర్యటించినట్లు తెలిపారు. వరదలు వచ్చినప్పుడు లంక గ్రామాలలో పడవల్లో ప్రయాణించడం సహజం కానీ కాలాలు మారిన అక్కడి వారి కష్టాలు తీరడంలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చిన్న లంకకు ఆనుకోని వున్న జూపూడి గ్రామం నుండి వెళ్లే దారిలో సుమారుగా 100 మీ.లు పొడవు గల ఆ నది పాయలో వంతెన నిర్మాణం చేయాలన్నారు. అలాగే మూలపాడు, కిలేశపురం దగ్గర సప్టాకు ఇరువైపులా రక్షణగా రైలింగ్ ఏర్పాటు చేయాలనీ లంక వాసులకు శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ కార్యదర్శి పోతురాజు ఏసు దాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొప్పలపూడి శ్రీనివాసరావు, చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్, అక్కల నాగేంద్ర ప్రసాద్, రాగాల రాము, మునిసిపాలిటీ ఉప అధ్యక్షుడు చెరుకు ఆనందరావు, దార్ల నరసింహారావు, పోతురాజు థామస్ పాల్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు:: రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉట్లా.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద నిర్వహించిన అన్నదానం కార్యక్రమాన్ని నియోజకవర్గం యువ నాయకుడు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ ప్రారంభించారు. పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ అన్నదానం కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కలెక్టర్ రమేష్ నాయుడు, చైర్మన్ చెన్న కేశవ రావు, జెడ్పీటీసీ నాగమణి ఎంపీపీ గాంధీ, సొసైటీ అధ్యక్షులు నరసింహారావు, మాజీ అధ్యక్షులు వెంకట నారాయణ, పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల్లో సంజీవపురం కాలనీ

రెండు మూడు రోజులకోసారి తాగునీరు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం కోకిలంపాడు సంజీవపురం కాలనీలోని దళిత ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన ఎంపిపి ఈ ప్రాంతానికి చెందిన వారైవుండి కూడా తాము నీళ్ల కోసం పడరాని పాట్లు పడుతున్నామని గద్దల వెంకట్రావమ్మ, ఆదిలక్ష్మి, శీల వెంకమ్మ, కుంపటి పాచాటమ్మ ఆవేదన వ్యక్తంచేశారు. మూడు రోజులకు ఒకసారి కుళాయి నీళ్లు వస్తాయని, అవి కూడా రెండు, మూడు బిందెలు మాత్రమే వస్తాయని తెలిపారు. ఒక్కో ఇంట్లో రెండు మూడు కుటుంబాలు ఉంటున్నాయని వారందరికీ మంచినీళ్లు ఎలా సరిపోతాయని ప్రశ్నిస్తున్నారు. గత్యంతరం లేక మంచినీళ్లు కొనుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బోరు నీళ్లైనా తెచ్చుకుందామనుకున్నా ఉన్న ఒక్క పంపు కూడా సరిగా పనిచేయటం లేదని, మురుగు నీరు వస్తుందన్నారు. వాడుకోవటానికి నీళ్లు లేక పనులు మానుకొని ఇళ్ల వద్దే ఉండి సుదూర ప్రాంతాల్లో ఉన్న చేతిపంపు వద్దకెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నామని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, పనులకు వెళ్లే సమయంలో నీళ్ల కోసం పడిగాపులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది ఉదయం పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చేసరికి తోట్లలో నీళ్లు కూడా లేక రాత్రి వేళలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెప్పారు. కాలువలు తీయకపోవడంతో వర్షాకాలంలో నీళ్లన్నీ ఇళ్లలోనే ఉంటున్నాయని, కొన్ని రోడ్లు బురదమయంగా మారుతున్నాయని తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షురాలు గానీ, సర్పంచ్ గానీ అంజీవపురం కాలనీకి వైపు కూడా రావటం లేదన్నారు. ఓట్ల సమయంలో మాత్రం మా ఇళ్ల చుట్టూ తిరిగే నాయకులు గెలిచిన తరువాత వచ్చి అభివద్ధి గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. గడపగడపకు వచ్చిన ఎమ్మెల్యేకు సమస్యలు చెప్పుకుందామంటే గ్రామానికి చెందిన నాయకులు చెప్పనీయకుండా ఆపారని, నియోజవర్గ కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న కోకిలంపాడు సంజీవపురం కాలనీ దళితులు సమస్యలతో అనే అవస్థలు పడుతుంటే సంబంధిత అధికారులు కూడా పట్టించుకోవటం లేదని ఆవేదన చెందుతున్నారు.

పింగళికి నివాళి

ప్రజాశక్తి - తిరువూరు : స్వాతంత్ర సమర యోధుడు పింగళి వెంక య్య దేశానికి నిస్వార్థంగా సేవలు అందించారని, ఇందులో భాగంగానే జాతీయ జెండాని రూపొందించారని గానుగపాడు జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి.ఆదిలక్ష్మి తెలిపారు. బుధవారం పాఠశాలలో వెంకయ్య జయంతి సందర్భంగా ఆయ న చిత్ర పటానికి పూలువేసి నివాళులర్పించి ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిరాం, రాజేంద్రప్రసాద్, రాంప్రదీప్, రామారావు, సుదర్శన్, విద్యార్థులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు డాక్టర్ కె.ఎల్.రావు కషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కష్ణంరాజు ఆధ్వర్యంలో బళ్లారి రాఘవ, పింగళి వెంకయ్యల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కష్ణంరాజు, కె.వి.కె.సిబ్బంది మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కె వి కే శాస్త్రవేత్తలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. **(ప్ర.వి)**

సబ్సిడీ టమాటాల కోసం క్యూ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రైతు బజార్‌లో సబ్సిడీ టమాటాల కౌంటర్ వద్ద బుధవారం పెద్ద సంఖ్యలో ప్రజలు బారులు తీరి ఎగబడ్డారు. సబ్సిడీ టమాటాల సమాచారం వినియోగదారులకు ముందస్తుగా రైతుబజార్ అధికారులు సమాచారం తెలియజేసినప్పటికీ పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. సబ్సిడీ టమాటాలను బ్లాక్‌లో అమ్ముతున్నారని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ రావెళ్ళ అజయ్ కుమార్ మాట్లాడుతూ నందిగామ రైతు బజార్ లో టమాట ధర కేజీ 140 ఉండగా సబ్సిడీపై 50 రూపాయలకు ఇస్తున్నామని చెప్పారు. టమాటాలు బ్లాక్ లో విక్రయిస్తున్నారని వచ్చిన ఆరోపణలపై వాస్తవం లేదన్నారు.

దాతల సహాయం మరువలేనిది

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివని ఆలయ కార్యనిర్వహణాధికారి, డిప్యూటి కలెక్టర్ కె.రమేష్ నాయుడు పేర్కొన్నారు. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద భక్తులకు వసతులు కల్పించడంలో భాగంగా కార్యనిర్వహణాధికారి రమేష్ నాయుడు చేస్తున్న కృషిలో భాగంగా అభివద్ధి కార్యక్రమాలకు దాతలు ముందుకు వస్తున్నారు. అందుకు అనుగుణంగా ఆలయం వద్ద 70 లక్షల రూపాయలతో భక్తుల విశ్రాంతి మందిర భవణ నిర్మాణానికి హైదరాబాద్ ఎల్ బి నగర్‌కు చెందిన చిన్నం. నరేష్ వారి తండ్రి యగయ్య జ్ఞాపకార్థం ముందుకు వచ్చారు. బుధవారం అమ్మవారి సన్నిధిలో రమేష్ నాయుడుకు అంగీకార పత్రంను అందజేశారు.

గెలుపునకు కృషి చేయాలి

ప్రజాశక్తి - కంచికచర్ల : టిడిపి కార్యకర్తలతో పాటు బూత్ కన్వీనర్లు కూడా రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం పార్టీ కార్యకర్తలతో పాటు బూత్ లెవెల్ కన్వీనర్లు, క్లస్టర్ యూనిట్స్ ఇన్చార్జిలు, టిడిపి నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ప్రభుత్వాస్పత్రి సందర్శన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం: రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజాప్రతినిధులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్పటల్‌లో మరిన్ని సౌకర్యాలు మెరుగు పరచాలని.. వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఒక్కరు విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా గ్రామాల్లో అందుబాటులో ఉండాలని జగనన్న ఆశయాలకనుగుణంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయం ప్రమాణ స్వీకారం బుధవారం జరిగింది. నందిగామ శ్రీపురంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. కమిటీ అధ్యక్షుడిగా మారం వేంకటేశ్వరరావు, కార్యదర్శిగా వనమా నరసింహారావు (బుల్లెబ్బాయి), కోశాధికారిగా వూటుకూరి వేంకట సత్యనారాయణ గుప్తాలను పులిపాటి శ్రీనివాస్ (వాసు)లు వాసవీ అమ్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చ్ఛేయించారు.

నేడు హుండీల లెక్కింపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం హుండీ లెక్కింపు గురువారం దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆరోగ్యవంతమైన సమాజమే ప్రభుత్వ లక్ష్యం : జెసి

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా): ఆరోగ్యవంతమైన సమాజం కోసం గర్భవతులు బాలింతలకు సంపూర్ణ పోషణ అందించేందుకు ప్రభుత్వం వైయస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం అమలు చేస్తోందని జాయింట్ కలెక్టర్, ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ అన్నారు. జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్లో వైయస్సార్ సంపూర్ణ పోషణ క్రింద టేక్ హెూమ్ రేషన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని గర్భవతులు బాలింతలకు వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 15,954 మంది గర్భవతులు బాలింతలకు లబ్ధి చేకూరుతుందన్నారు. జిల్లాలో 8 సీడీపీఓ ప్రాజెక్టులు, 1707 అంగన్వాడి కేంద్రాల ద్వారా ఈ కార్యక్రమం అమలవుతుందన్నారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్ లో నెలవారీగా ఫోర్టి ఫైడ్ పోషక బియ్యం 3 కిలోలు, కందిపప్పు ఒక కేజీ, ఆయిల్ 1/2 కేజీ, రాగి పిండి 2 కేజీలు, అటుకులు ఒక కేజీ, చిక్కి, బెల్లం, ఖర్జూరం ఒక్కొక్కటి పావు కిలో చొప్పున పంపిణీతోపాటు, నెలకు 25 కోడిగుడ్లు, పాలు 5 లీటర్లు అందిస్తున్నట్లు తెలిపారు. గర్భవతులు బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పోషకాహారంలో ఉండే పోషక విలువలు గురించి వివరించారు. పోషక విలువలు కలిగిన ఆహారం గర్భవతులు బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. గర్భవతులు బాలింతలకు ముఖ ఆధారిత బయోమెట్రిక్ ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎస్. సువర్ణ, బందరు సిడిపిఓ గ్లోరీ, సిడిపిఓ కార్యాలయ ఈవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సంపూర్ణ పోషణ కిట్‌ను అందజేస్తున్న జెసి



చల్లపల్లిలో...

సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం): ఉంగుటూరు మండలం పెద్దఅవుటుపల్లి సెక్టార్ పరిధిలోని పొట్టిపాడు అంగన్వాడి కేంద్రంలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మండల ఎంపీపీ వడ్లమూడి సరోజినీ, పొట్టిపాడు గ్రామ సర్పంచ్ కత్తుల జ్యోతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలింతలకు మరియు గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ పోషక పదార్థాలను అందించడం జరిగింది. పిల్లలకు సక్రమంగా పోషకాలతో కూడిన ఆహారం అందించాలని ఎంపీపీ సర్వే సూచించారు. **ప్రజాశక్తి-చల్లపల్లి:** నిరుపేద గర్భిణీలు, బాలింతలు, శిశువులు రక్తహీనతకు గురి కాకుండా సీఎం జగన్మోహనరెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. టేక్ హోం రేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, పౌష్టికాహారాన్ని అందచేశారు. పౌష్టిక ఆహారాన్ని ఇక నుంచి ఇంటికి తీసుకుని వెళ్లే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సీహెచ్ చిన రాట్నాలు, ఐసీడీఎస్ సీడీపీఓ పీ.భానుమతి, సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకానాథ్, నూకల వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ శీరం వెంకట సత్యనారాయణ (నాని) తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల:** మండల అభివృద్ధి కార్యాలయంలో టేక్ హోమ్ కార్యక్రమంలో భాగంగా బాలింతలకు వైయస్సార్ పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పమిడిముక్కల మండల అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు:** రాష్ట్ర ప్రభుత్వం గర్భవతులకు, బాలింతలకు అందిస్తున్న టేక్ హెూమ్ రేషన్ ను సక్రమంగా అందేలా అంగన్వాడి కార్యకర్తలు పని చేయాలని గుడివాడ ఐసిడిఎస్ సిడిపిఓ ఎ విజయ ఫ్లోరెన్స్ కోరారు. ఐసిడిఎస్ గుడివాడ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొడాలి సురేష్, ఎంపీడీవో దారపు శ్రీనివాస్, తాసిల్దార్ మహమ్మద్ రహమాన్ మస్తానా, సూపర్వైజర్లు ఇ. వాణి, నాగజ్యోతి, నిర్మల తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ:** లంకమ మన్యం అంగన్వాడీ కేంద్రం వద్ద తల్లిపాల వారోత్సవాన్ని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రారంభించారు. అనంతరం టేక్ హోమ్ రేషన్ కార్యక్రమం ద్వారా పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ పి.శేషుకుమారి, ఎంపీపీ తుంగల సుమతిదేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



గుడ్లవల్లేరులో...

పర్మినెంట్ చేయాలని మున్సిపల్ కార్మికుల ధర్నా



గుడివాడలో ధర్నా నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-గుడివాడ : మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికలు ధర్నా నిర్వహించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ధనాల సత్యనారాయణ, అధ్యక్షుడు ముత్యాల ఏడుకొండలు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని పలుమార్లు ఉద్యమాలు చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తమ సమస్యలను పరిష్కరించకుంటే పోరాటం ఉధృతతం చేస్తామాని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గొల్లపల్లి శ్రీను, నాయకులు కస్తూరి రమేష్, ఆకుల బాబి, నారాయణ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు. **పెనమలూరు :** వైయస్సార్ తాడిగడప మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ కార్మికులందరికీ జీవో ప్రకారం 26 వేల రూపాయలు జీతం ఇవ్వాలని కోరారు. అనంతరం మున్సిపాలిటీ మేనేజర్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ ప్రసన్న, మస్తాన్‌వలి, ఏడుకొండలు, రత్నకరణ, కాశి, దుర్గారావు, వెంకటరెడ్డి, డేవిడ్‌రాజ్, బుజ్జులు, పద్మ పాల్గొన్నారు.



పెదఅవుటపల్లిలో వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

సమస్యలపై పంచాయతీ కార్మికుల వినతి

ప్రజాశక్తి-ఉంగుటూరు(గన్నవరం): పెదఅవుటపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బి. తిరుపతమ్మ, గ్రామ కార్యదర్శి బి.దీప్తి కి పంచాయతీ కార్మికులు బుధవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తమ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 4వ తేదీన బందర్ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా జయప్రదం చేయాలని కోరుచున్నామని, దానికి అనుమతి ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కే రామరాజు, పంచాయతీ కార్మికుల అధ్యక్ష కార్యదర్శులు వడ్డాది రత్న బంగారు రాజు బి రాజకుమారి బి.దుర్గా సుబ్బారావు సుబ్రహ్మణ్యం కార్మికులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి:** పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల నాలుగో తేదీ మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద జరిగే కార్యక్రమానికి కార్మికులందరూ తరలి రావాలని సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా పిలుపునిచ్చారు. మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీ కార్యదర్శి ఆకుల సాంబశివరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీరంగం కు ఈనెల నాలుగో తేదీన మచిలీపట్నంలో జరిగే ధర్నా కారణంగా విధులకు హాజరు కాలేము అని బుధవారం కార్మికులు విజ్ఞాపన పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా మాట్లాడుతూ పంచాయతీ కార్మికులను టెండర్ విధానం రద్దు చేసి రెగ్యులర్ పద్ధతిలో కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. 57,132,680 జీవోల ను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు దీర్ఘ కాలముగా పరిష్కారము కానీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిర్వహించే ధర్నాకు కార్మికులందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. . ఈ కార్యక్రమంలో మద్దాల శ్రీరాములు, లక్ష్మీపురం నాగ కుమారి,పల్లి ఆదిశేషు, మునిపల్లి కోటయ్య, కొల్లూరి శశి కుమార్, కోదాడ లక్ష్మి ,కొల్లూరు పెద్ద వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



తాడిగడపలో...

మట్టి ఖర్చులు అందజేత

ప్రజాశక్తి-బంటుమిల్లి: మండలంలోని నాగేశ్వరావుపేట పంచాయతీ జానకిరాంపురం బీసీ కాలనీలో మంగళవారం విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందిన తల్లీకూతుళ్ళ అనూష, దన్విక మృతదేహాలకు పోస్టుమార్టం బుధవారం పూర్తయ్యింది. మంత్రి జోగి రమేష్ ఆదేశాల మేరకు వైసిపి నాయకులు బుధవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు మట్టి ఖర్చుల కింద ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుజ్ఞానం మహేష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు బంటుమిల్లి వైస్ ఎంపీపీ ఒడిమే చిన్నారి బాబు, మట్ట నాగబాబు, కందుల నాగేశ్వరావు, యనుముల శ్రీరాములు, పోలగాని వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలికి వైద్య సాయం

ప్రజాశక్తి-గుడివాడ: స్థానిక క్లబ్ రోడ్డులో అనారోగ్యంతో కుప్ప కులిపోయిన వృద్ధురాలు సామెత లక్ష్మికి జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్‌కె) ప్రభుత్వ అసుపత్రిలో చేర్పించి వైద్య సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, దివిలి సురేష్, చరణ్ తేజ్, పందిళ్ల శీను, గంట అంజి పాల్గొన్నారు.



న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఏపీలో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఏపీ అడక్ కమిటీ సభ్యులు పరుచూరి రాఘవేంద్రరావు కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై తమ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ఇప్పించాలని, లైబ్రరీ ఏర్పాటుకు బుక్స్ కొనుగోలు నిమిత్తం ఫండ్ ఏర్పాటు చేయాలని, ఆరోగ్య భీమా కల్పించడంతో పాటు డెత్ బెనిఫిట్ కింద రూ.10 లక్షలు అందజేయాలని, ఏపీలో న్యాయవిద్య పూర్తి చేసిన విద్యార్థులకు న్యాయవాద వత్తి కొరకు ప్రవేశ ఫీజు 1961 యాక్ట్ ప్రకారం రూ 700 రిజిస్ట్రేషన్ ఫీజు కొనసాగించాలని అధిక ఫీజులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



విజయలక్ష్మికి నివాళి

ప్రజాశక్తి-పెదపారుపూడి: మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి గుడివాడ ఆఫీసర్స్ క్లబ్లో టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ టిడిపి కోసం అహర్నిశలు పనిచేసిన వ్యక్తి విజయలక్ష్మి అని కొనియాడారు. ఆమె లేకపోవడం పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి తనయుడు కాజా వెంకటలక్ష్మి ప్రసాద్ (మున్న), టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, పార్లమెంటు నియోజకవర్గం ఎస్సీ విభాగం నాయకుడు కలపాల కిషోర్, పామర్రు నియోజకవర్గ బీసీ విభాగం నాయకులు దానబోయిన వెంకటనారాయణ పాల్గొన్నారు.

12,649 ధృవీకరణ పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు: అర్హత ఉన్నప్రతిఒక్కరికీ జగనన్న సురక్ష ద్వారా ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేసినట్లు గూడూరు తహసిల్దార్ విజయప్రసాద్, ఎంపిడిఓ సుబ్బారావు తెలిపారు. గూడూరు మండల ప్రజా పరిషత్ పరిధిలోని పదిహేడు గ్రామ సచివాలయముల ద్వారా 13,294 అర్జీలు రాగా 12,649 మందిని అర్హులుగా గుర్తించి ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్లు తెలిపారు. 466 అర్జీలు తిరస్కరించామని, 179 పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.

సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ



వన్‌టౌన్‌లో...



వత్సవాయిలో...



గంపలగూడెంలో



జగ్గయ్యపేటలో...



నందిగామలో...



తిరువూరులో....



కంచికచర్లలో...



పెనుగంచి ప్రోలులో...



రెడ్డిగూడెంలో...

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్‌లో వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను స్థానిక కార్పొరేటర్ బోయి సత్యబాబు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు బుధవారం పంపిణీ చేశారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా గతంలో అంగన్వాడి సెంటర్లో పోషక విలువల ఆహార పదార్థాలను వండి అందించే ప్రక్రియ గర్భిణీలకు బాలింతలకు అనుకూలంగా లేదని పలుమార్లు ప్రభుత్వానికి ప్రజలు చేసిన విజ్ఞప్తి మేరకు వారి ఇళ్లకు 10 రకాల పోషక విలువలు లభించే కిట్లను గర్భిణీ స్త్రీలు బాలింతలు ఇంటికి తీసుకెళ్లేలా మార్పు చేయడం వల్ల ఉపయోగకరంగా సౌలభ్యంగా ఉంటుందని తెలిపారు. మరుపిళ్ళ చిట్టి అంగన్వాడి స్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్, సచివాలయం హెల్త్ సెక్రటరీలు పాల్గొని పంపిణీ చేశారు. 43వ డివిజన్ పరిధిలోని ఊర్మిళానగర్‌లో పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ బాపతి కోటి రెడ్డి పాల్గొన్నారు.

కంచికచర్ల : స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నందు బుధవారం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు టేక్ హెూమ్ రేషన్ కిట్లను ఎంపీటీసీ ఉదయ్ కిరణ్ తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలు బాలింతలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ల కంచికచర్ల పట్టణంలోని 13 అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని రాఘవపురం అంగన్వాడీ సెంటర్‌లో వైస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని ఎంపిపి రామినేని దేవిప్రవిణ్య వీరస్వామి నాయుడుతో కలిసి జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లాది రాణి,వైస్ ఎంపిపి -1 చాట్ల రాబర్ట్, సీనియర్ నాయకులు రామినేని వీర స్వామి నాయుడు, ఎంపిడిఒ విష్ణు ప్రసాద్, డా.సందేశ్, పంచాయతీ కార్యదర్శి రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గంపలగూడెం: వైయస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు సంబంధిత పోషక పదార్థాలతో కూడిన సంచులను గొల్లపూడి సర్పంచ్ పోట్ల వెంకటలక్ష్మి అందజేశారు. ఎంపిటిసి అద్దంకి విశ్వనాథం, గ్రామ పెద్దలు పి ముత్తయ్య, సచివాలయ సిబ్బంది, ఐ సి డి ఎస్ మరియు ఏఎన్ఎం పాల్గొన్నారు.

వత్సవాయి : చిలకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో వత్సవాయి మండలం డబ్బాకుపల్లి సెక్టార్ పరిధిలో పోలంపల్లి, కంభంపాడు గ్రామంలో టేక్ హెూమ్ రేషన్ మరియు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దబ్బాకుపల్లి సెక్టార్ సూపర్వైజర్ జ్యోతి కటాక్షం పోలంపల్లి గ్రామ సర్పంచ్ ఎం లాజరు, వత్సవాయి మండల వైస్ ఎంపీపీ కే రామలక్ష్మి ఏఎన్ఎం రజిని ఎంఎల్ హెచ్.పి.శివరాధ అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు తల్లులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు: వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ - వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం గర్భిణుల ఇంటింటికీ రేషన్ పంపిణీకి జడ్పీటీసీ వుట్ల నాగమణి శ్రీకారం చుట్టారు. అనంతరం ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో, వైద్యాధికారాన్ని సుజిని, మాజీ సమైక్య అధ్యక్షురాలు బొమ్మి రాణీ, తహసీల్దార్ లక్ష్మీ కళ్యాణీ, ఎంపీడీవో ప్రసాదరావు, ఐసీడీఎస్ సూపర్వైజర్ ఉషారాణి, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరులపాడు : వీరులపాడు మరియు జుజ్జూరు పలు గ్రామాల్లో అంగన్వాడీ సెంటర్ వద్ద వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకం మరియు తల్లిపాల వారోత్సవాలు అంగనవాడి కార్యకర్తలతో కలిసి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కోటేరు లక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అరుంధతి దేవి, వైద్యురాలు దీపికా, సూపర్వైజర్ ప్రభావతి పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట, పట్టణంలోని 18వ వార్డు అంగన్వాడీ కేంద్రాల్లో చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు బుధవారం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలకు టేక్ హెూమ్ రేషన్ పంపిణీ కింద అంగన్వాడీ సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో లబ్ధిదారులకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్కేలు, ఆశాలు, ఏఎన్ఎంలు, సూపర్వైజర్ దుర్గాదేవి పాల్గొన్నారు.

నందిగామ : నందిగామ శివారు అనాసాగరంలో అంగన్ వాడీ ప్రీ ప్రైమరీ స్కూల్‌లో తల్లిపాల వారోత్సవాలు వైయస్సార్ సంపూర్ణ పోషణను టేక్ హెూమ్ రేషన్ పంపిణీ కార్యక్రమం బుధవారం ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో 11 రకాల రేషన్ సరుకులు గర్భిణీ స్త్రీలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డ్ కౌన్సిలర్ పాకలపాటి కిరణ్ , 20వ వార్డు ఇన్చార్జి కర్రి రవీంద్ర బాబు, అనాసాగరం అంగన్వాడి సెంటర్ల టీచర్లు, ఆయాలు, ఎమ్మెస్కేలు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

సమస్యలపై కేంద్రమంత్రికి ఎంపి కేశినేని వినతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గ ముఖ్య సమస్యలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి విజయవాడ పార్లమెంట్ పరిధిలోని మూడు నేషనల్ హైవే ప్రాజెక్ట్స్ గురించి వినతి పత్రం అందజేశారు. బుధవారం నందిగామ నియోజకవర్గం ఐతవరం గ్రామం వద్ద మునేరు వరదల వల్ల తరచు విజయవాడ - హైదరాబాద్ హైవే మునిగి పోవటం వలన ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్నారు కాబట్టి ఆ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం గురించి, నందిగామ టౌన్, కంచికచర్ల గ్రామంలోని పాత నేషనల్ హైవే రోడ్లు పాడై పోవటం వల్ల వన్ టైం ఇంప్రూవ్మెంట్ పథకం క్రింద నేషనల్ హైవే ద్వారా ఆ రెండు రోడ్లను అభివద్ధి చేయడం గురించి వినతిపత్రాలు అందజేశారు. అడిగిన వెంటనే మూడు ప్రాజెక్టులు మంజూరు చేసి పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కేసినేని నాని తెలిపారు.

శ్రీచైతన్య విద్యార్థులకు బహుమతులు



బహుమతులందుకున్న విద్యార్థులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్‌లో అవార్డుల ప్రధానం జరిగింది. శ్రీ చైతన్య పాఠశాలలో గత సంవత్సరం నిర్వహించిన అమెరికాలోని నాసా ఫేట్ హెూటల్ ప్రాజెక్ట్‌కు 24 మంది విద్యార్థులు నాలుగు ప్రాజెక్టులను నిర్వహించగా ప్రపంచ స్థాయిలో స్పేస్ హోటల్ విభాగం నుండి ఐటర్నం అనే ప్రాజెక్ట్ ఎంపికైంది. ప్రాజెక్టు నిర్వహించిన విద్యార్థులు 8 మందికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇజిఎం మురళీకష్ణ, ఆర్ఐటి వినోద్ కుమార్ చేతుల మీదుగా మెమెంటోలు, సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొనకంచి లావణ్య, జోనల్ డీన్ వి.కష్ణ, నాసా ఇన్ ఛార్జ్ జె. నరసింహారావు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సామినేనిని సత్కరించిన ఆకుల శ్రీనివాస్



ఎమ్మెల్యే ఉదయభానును సత్కరిస్తున్న వైసిపి నాయకులు ఆకుల శ్రీనివాస్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను జన్మది నోత్సవం సందర్భంగా బుధ వారం జగ్గయ్య పేటలోని ఆయన నివాసంలో ఉదయ భానును కలసిన వైసీపీ రాష్ట్ర నాయ కులు ఆకుల శ్రీనివాసకుమార్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. బొకే, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియచేసారు. ప్రజానాయకులైన సామినేని ఉదయభాను నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకుల ఆకాంక్షించారు.

హుండీ ఆదాయం రూ. 3.14 కోట్లు



హుండీల లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఆలయ ఇఒ భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం దేవ స్థానం మహా మండపం ఆరవ అంతుస్తులో జరిగింది. ఈ సందర్భంగా 20 రోజులకు సంబంధించిన హుండీల లెక్కించగా నగదు: రూ. 3,14,20,807 లు, బంగారం: 652 గ్రాములు, వెండి: 7 కేజీల 85 గ్రాములు భక్తులు హుండీ ద్వారా సమర్పించుకున్నారు. అలాగే ఆన్‌లైన్ ఈ- హుండీ ద్వారా రూ. 90,762లు విరాళముగా భక్తులు చెల్లించుకొన్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ఉప కార్యనిర్వాహనాధికారి పట్టెం గురుప్రసాద్, పాలకమండలి సభ్యులు చింకా శ్రీనివాసులు, కట్టా సత్తయ్య, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి, అధికారులు జి.వి కష్ణారావు, ఎం.సత్యప్రసాద్ బాబు, ఎస్‌పిఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీసు సిబ్బంది హుండీ లెక్కింపును పర్యవేక్షించారు.

ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఉదయభాను

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను జన్మదిన వేడుకలు పట్టణంలోని వారి స్వగహంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను పలువురు పార్టీ నేతలతో కలిసి అభిమా నులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. అనంతరం పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పలుచోట్ల సామినేని ఉదయభాను జన్మదినం సందర్భంగా కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. గంఢ్రాయి గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు ఏర్పాటుచేసిన 100 కేజీల కేకు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుతో కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

రాజన్న ఉచిత భోజనం ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఆకలితో బాధపడుతున్న నిరుపేదలను ఆదుకునేందుకు ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో రాజన్న ఉచిత భోజన క్యాంటీన్ ను పట్టణంలో ఏర్పాటు చేయడం ఆదర్శనీయమని ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని 30వ వార్డు, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కార్యాలయం వద్ద ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో నిరంతరం కొనసాగే విధంగా ఏర్పాటు చేసిన రాజన్న ఉచిత భోజన క్యాంటీన్ ను ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకష్ణ రెడ్డి, ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను, నియోజకవర్గ యువ నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు ప్రారంభించారు.

గుంట నక్కల మాటలు నమ్మొద్దు

ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి



నాలుగు లైన్ల రోడ్డును ప్రారంభిస్తున్న సజ్జల

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మరో తొమ్మిది నెలల్లో ఎన్నికలు వస్తున్నాయని ప్రజల వద్దకు కొందరు గుంట నక్కలు వస్తున్నారని వారి మాయలో పడవద్దని ప్రభుత్వ సలహాదారుడు సజ్జన రామకృష్ణ రెడ్డి అన్నారు. పట్టణంలో స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పుట్టినరోజు సందర్భంగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా చిల్లకల్లు - జగ్గయ్యపేట వరకు రూ 14కోట్లతో నిర్మించిన ఫోర్ లైన్, ఉక్కు కళా వేదిక నందు మణిపాల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని, రాజన్న ఉచిత భోజన క్యాంటీన్ ను ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకష్ణ రెడ్డి, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్ రావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 14 కోట్ల రూపాయలతో ఫోర్ లైన్ నిర్మాణం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఉదయభాను మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ట్రామా కేర్ సెంటర్, చెరువు అభివద్ధికి, ఎర్రకాలువ ప్రక్షాళన తదితర మౌలిక వసతులు 15 కోట్ల రూపాయలు సమకూర్చాల్సి ఉందని అన్నారు.

కౌలు రైతులకు హక్కుపత్రం కార్డులు మంజూరు చేయాలి

- కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు



మాట్లాడుతున్న ఎం.హరిబాబు

ప్రజాశక్తి-ఉయ్యూరు : భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులకు హక్కు పత్రం కార్డులు మంజూరు చేయాలని, కౌలు రైతుల పట్ల నిర్దిష్టమైన కార్య చరణ రూపొందించాలని రాష్ట్ర కౌలు రైతు సంఘం కార్యదర్శి ఎం హరిబాబు అన్నారు. బుధవారం ఉయ్యూరు లోని శ్రామిక భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధార్ పాసుపుస్తకాల ఆధారంగానే ఎన్యుమరేషన్ ప్రభుత్వం ప్రకటిస్తుందని కౌలు రైతు దాని ద్వారా నష్టపోయిన పంట సాయాన్ని కోల్పోతున్నాడని సంబంధిత వ్యవసాయ శాఖ కౌలు రైతుకు సరైన మార్గదర్శకాలు ద్వారా కౌలు రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు. గతంలో పసుపు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక ముందు తుల దగ్గర నుండి దళారీలు అతి తక్కువ రేటుకు కొని సొమ్ము చేసుకున్నారని, అప్పట్లోనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లయితే పసుపు పై వచ్చే మద్దతు ధర అధికంగా ఉండి రైతు సంతప్తి వ్యక్తం చేసేవాడన్నారు. ఈ మధ్యకాలంలో విషయంలో కూడా ఎన్నో ఇబ్బందులు కౌలు రైతులు పడ్డారని నేడు అదే ధాన్యాన్ని 1900 చొప్పున కొంటుందని అనాలోచిత ప్రభుత్వ చర్యల వల్ల కౌలు రైతు నష్టపోతున్నాడని ఆయన తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి సమగ్రమైన కార్యాచరణ రూపొందిస్తున్నామని, త్వరలోనే కౌలు రైతులందరినీ సమీకరించి సమస్యల పరిష్కారం దిశగా పయనింప చేస్తామని అన్నారు. రాష్ట్రంలో కౌలు రైతులందరూ కోటి యాభై లక్షల వరకు ఉన్నారని ప్రభుత్వం వీరిపై చిన్న చూపు చూస్తే వచ్చే ఎన్నికల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హరిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోసూరు శివ నాగేంద్రం పంచకర్ల రంగారావు తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందిస్తున్న ఎస్‌పి జాషువా

ఎఎస్ఐ కుటుంబ సభ్యులకు సాయం అందజేత

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : స్థానిక ఆర్ పేట పోలీసుస్టేషనులో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టరుగా విధులు నిర్వహిస్తూ కరోనా బారిన పడి మరణించిన ముక్కు వెంకటేశ్వరరావుకు ముఖ్యమంత్రి వెల్ఫేర్ ఫండ్ మంజూరు చేసిన రూ. 5 లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ పి జాషువా అందచేశారు. కరోనా బారిన పడి 2021 అక్టోబర్ 7 వ తేదీ వెంకటేశ్వరరావు మతి చెందారు. కరోనా బారిన పడి మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వెల్ఫేర్ ఫండ్ ఆర్థిక సహాయం మంజూరు చేసింది. అందులో భాగంగా జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఎస్ఐ వెంకటేశ్వరరావు కుమారుడైన రాజశేఖరుకు చెక్కును అందించారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - గుడివాడ : గ్రామీణ ప్రాంతాల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని వైసీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ అన్నారు. నందివాడ మండలంలోని కుదం వల్లి గ్రామంలో జల్ జీవన్ నిధులు సుమారు కోటి రూపాయలతో వివిధ రకాల అభివద్ధి కార్యక్రమాలకు శశిభూషణ్ నాయకులతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యకు అధిక ప్రార్ధన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆదాము సర్పంచ్ సత్యవేణి, ఎంపీటీసీ గుజ్జుల చైతన్య జ్యోతి, వైసిపి నాయకులు కె. నాగరాజు పాల్గొన్నారు.

నేడు శాంతి ర్యాలీ

ప్రజాశక్తి-పమిడిముక్కల : మణిపూర్ సంఘటన దురదుష్టకరమని, అలాంటి సంఘటన ప్రతి ఒక్కరు ఖండించాలని పమిడిముక్కల సిబిసిఎంసి పాస్టర్ మాసులమని, క్రీస్తు సంఘం పాస్టర్ దేవరపల్లి రాజారావు అన్నారు. పమిడిముక్కలలో బుధవారం వారు మాట్లాడుతూ మణిపూర్ ఘటనకు నిరసనగా మండలంలో గురువారం జరిగే శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని వారు కోరారు.

పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేస్తే చర్యలు

- ఇన్చార్జ్ కలెక్టర్ అపరాజిత సింగ్



మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ అపరాజితసింగ్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పిడిఎస్ బియ్యాన్ని ఎవరైనా అక్రమ నిల్వ చేసిన ,రవాణా చేసిన ఖఠిన చర్యలు తప్పవని ఇన్‌చార్జ్ కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ స్పష్టం చేశారు. బందర్ డివిజన్లో గత కొంతకాలంగా పి డి ఎస్ బియ్యాన్ని, అక్రమ రవాణా చేస్తున్న మరియు అక్రమంగా నిల్వచేసిన బియ్యాన్ని డివిజన్లోని పౌరసరఫరాల అధికారులు సీజ్ చేశారు. ఆ ప్రకారం సీజ్ చేసి నిలువ ఉన్న 62 టన్నుల బియ్యాన్ని నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ ఆధ్వర్యంలో తొలిసారిగా బహిరంగ వేలం వేశారు. వేలంలో అధిక ధరకు పాడుకున్న వారికి ఆ బియ్యాన్ని అప్పగించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ పార్వతి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ డాక్టర్ ఏ. శ్రీధర్ తదితర అధికారులు కొనుగోలుదారులు పాల్గొన్నారు.

ఎపిఎన్‌జివోస్ రాష్ట్ర మహాసభ గోడపత్రిక ఆవిష్కరణ



గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆగస్టు 21,22వ తేదీల్లో జరిగే ఏపీ ఎన్జీవో 21వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఉల్లి కష్ణ కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుల బండ్రెడ్డి రాజేంద్ర ఆధ్వర్యంలో బుధవారం అవనిగడ్డ లోని దివి యూనిట్ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉల్లి కష్ణ మాట్లాడుతూ 21వ యాంజీవో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తెలిపారు. దీనికిగాను అవనిగడ్డ దివి యూనిట్ నుండి వందల సంఖ్యలో ఉద్యోగులు తరలివచ్చి తమ బలాన్ని చాటాలన్నారు. ప్రధానంగా కాంట్రాక్టు ఉద్యోగస్తుల గ్రామపద్దీకరణ పొరుగు సేవల సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం గురించి రాష్ట్ర కౌన్సిల్ యందు తీర్మానాలు చేస్తామని చెప్పారు. జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర మాట్లాడుతూ ఉద్యోగ పెన్షనర్ల కాంట్రాక్టు, సేవల సిబ్బంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడానికి తమ వంతు కషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీవీ యూనిట్ అధ్యక్షులు ఎస్ సురేష్, కార్యదర్శి డి పద్మ, కోశాధికారి వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ ఉమెన్ వింగ్స్ సెక్రెటరీ ఆర్ పాల అనురాధ, తోట నాగమణి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళేశ్వర స్వామిని దర్శించుకున్న నాగిరెడ్డి

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం శ్రీకాకుళంలో శ్రీకాకుళేశ్వర స్వామి వారిని రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లా రైతు విభాగ జోన్ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు దర్శించుకున్నారు. ఆలయ ఈవో ఎన్ఎస్.చక్రధర రావు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేయగా, అర్చకులు వేదఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్ర బాబు, తెలుగురావుపాలెం సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, వైసిపి నాయకులు చిట్టూరి రమేష్, రావూరి శ్రీనివాస్, తుంగల ముసలయ్య, సోములు, తిరుమల శెట్టి సీతారాంబాబు, ఎడ్లపల్లి బసవయ్య పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో నిరసన

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడలో జగనన్న కాలనీలో ఇల్లు నిర్మాణాలు మోకాలులోతు నీటిలో మునిగిపోయి ఇబ్బందులు పడుతుంటే, కొడాలి నాని మాత్రం అభివృద్ధి అంతా నేను చేశాను అని చెప్పడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు విమర్శించారు. బుధవారం జగనన్న కాలనీలో నీటిలో మునిగిపోయిన ఇల్లను రావి నీటిలోకి దిగి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం 180 ఎకరాలు సేకరిస్తే ఆ స్థలం మెరక చేయటం కోసం రూ.28 కోట్లు బిల్లు చేయించుకుని లబ్ధిపొందారన్నారు. ఇదేనా కొడాలి నాని నువ్వు గుడివాడకు చేస్తానన్న అభివద్ధి అని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం ఇక్కడ జరిగిన మేరక అవినీతిని బయట పెట్టాలని డిమాండ్ చేశారు.పట్టణ అధ్యక్షులు దింట్యాలా రాంబాబు, ప్రధాన కార్యదర్శి పాలాసీ ఉమా, నాయకులు నెరసు కాశి, సయ్యద్ జబీన్, వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ, దాసు శ్యాంప్రసాద్, పొట్లూరు కష్ణారావు, చింతల ప్రసాద్, ఏడుకొండలు, మంగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రావి వెంకటేశ్వరరావు



ఉప్పులూరులో ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

మణిపూర్ ఘటనపై ఆశా వర్కర్ల ధర్నా

కంకిపాడు : మణిపూర్‌లో జరుగుతున్న దమనకాండను వెంటనే అరికట్టాలని, మహిళలపై జరుగుతున్న అకత్యాలను నిరోధించాలని, నగ్నంగా మహిళలను ఊరేగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆశా వర్కర్స్ యూనియన్ కష్ణాజిల్లా అధ్యక్షులు జి కుమారి డిమాండ్ చేశారు. కంకిపాడు మండల కమిటీ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, ఉప్పులూరు పి హెచ్ సి వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి కుమారి మాట్లాడుతూ గత 80 రోజులుగా ఈశాన్య రాష్ట్రమైన మణుపూర్లో కార్పొరేట్ శక్తుల స్వలాభం కోసం కుకీ ఆదివాసులపై మారణకాండను సష్టించి, గ్రామాలకు గ్రామాలనే తగలబెట్టి, అనేకమంది చనిపోవటానికి కారణమైన బి జె పి ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళలను వివస్త్రలను చేసీ, అత్యాచారం చేసి, నడిరోడ్డు మీద ఊరేగించిన వారిని అరెస్టు చేసి శిక్షించాలని కోరారు. ఇంత జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ మాట్లాడకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఝాన్సీ, పార్వతి, సంధ్య, కరుణ, గంగ తదితరులు పాల్గొన్నారు.

ఎండిఒగా విక్టర్‌పాల్ బాధ్యతల స్వీకారం



ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడి ముక్కల మండల అభివద్ధి అధికారిగా చీలి విక్టర్‌పాల్ బాధ్యతలు స్వీకరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి బదిలీపై పమిడి ముక్కల మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ మండల అబివృవద్ధి కృషి చేస్తానని, మండల అధికారులతో సమన్వయంగా పనిచేస్తానని అన్నారు. గతంలో ఆయన గన్నవరం, తోట్లవల్లూరులో కూడా విధులు నిర్వహించారు.

గుండేరు కరకట్టను పటిష్ట పరచాలి

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని భారీ వర్షాల కారణంగా అచ్చం పాలెం వద్ద గుండేరు కరకట్ట కోతకు గురై రైతులు వందలాది ఎకరాల్లో పంట పూర్తిగా నష్టపోయారని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం అచ్చంపాలెం వద్ద కోతకు గురైన కరకట్టను టీడీపీ నాయకులు, రైతులతో కలిసి పరిశీలించారు. వందలాది ఎకరాల్లో పంట నష్టపోయిన ఆ శాఖ సంబంచిన అధికారులు స్పందించక పోవడం దారుణం అన్నారు. గుండేరు కరకట్టను ప్రభుత్వం తక్షణమే పటిష్ట పరచాలని, ప్రభుత్వం స్పందించకపోతే రైతులను ఐక్యపరిచి స్వచ్ఛందంగా కరకట్టను పటిష్ట పరుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), ఘంటసాల ఉపసర్పంచ్ అయినపూడి భాను ప్రకాష్, అచ్చేంపాలెం సర్పంచ్ గాజుల నాగ శ్రీనివాసరావు, బొందలపాటి చక్రధర్, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గన్నవరం : విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ గన్నవరం సబ్ స్టేషన్ పరిధిలో న్యూ లైన్ ఎలెక్షన్ వర్క్ నిమిత్తం 11కె.వి పురుషోత్తపట్నం ఫీడర్‌లో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి. హరిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కొండపావులూరు. పురుషోత్తపట్నం విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

తుది దశకు అంబేద్కర్ స్మృతివనం పనులు : విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : నగరం నడిబొడ్డున స్వరాజ్య మైదానంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 125 అడుగుల అంబేద్కర్ స్మృతి వనం పనులను బుధువారం నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కెపిసి ప్రాజెక్టు డైరెక్టర్ కె.అనిల్ కుమార్, మేనేజర్ కె.కష్ణమోహన్ పాల్గొన్నారు.



స్టేడియం నిర్మాణాన్ని పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యాధరపురంలో చేపట్టిన స్టేడియం నిర్మాణ పనులను కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధువారం సాయంత్రం అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. స్టేడియం ఫౌండేషన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఇఇ నారాయణ మూర్తి పాల్గొన్నారు.



అంబేద్కర్ పార్కు పనుల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధువారం అధికారులతో కలిసి కష్ణలంక జాతీయ రహదారి పక్కన గల అంబేద్కర్ పార్కును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



మొదటిపేజీ తరువాయి

నివాసాల మధ్య కబేళా వద్దు

ఏర్పాటు చేయాలని మేయర్, అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపారని, కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించారని తెలిపారు. ప్రజల ఆరోగ్యాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికే చెత్త నుండి ఎరువు, విద్యుత్, కూరగాయలు, కబేళా వ్యర్థాల నుండి విద్యుత్, ప్లాస్టిక్ ఇతర వ్యర్థాల ప్లాంట్లు, భవన నిర్మాణ వ్యర్థాల నుండి ఇటుకలు తయారు చేసే ప్లాంటు, కుక్కల ఆపరేషన్లు చేసే కేంద్రం... ఇలా మొత్తం జనావాసాల మధ్య ఏర్పాటు చేసి అజిత్‌సింగ్ నగర్, వాంబే కాలనీ, పాయకాపురం ప్రాంతాలను వ్యర్థ పదార్థాల డంపింగ్ కేంద్రంగా మార్చేశారని అన్నారు. కాలుష్యంపై స్థానికులు అనేక ఏళ్లుగా ఆందోళన చేస్తున్నా, డిస్నీలాండ్ స్థలాన్ని పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని కోరుతున్నా ప్రజాప్రతినిధులుగానీ, అధికారులుగానీ పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఏకంగా కబేళా ఏర్పాటుకు ప్రతిపాదించడం సరికాదన్నారు. దీనిపై విఎంసి మేయర్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపటం, సెంట్రల్ ఎంఎల్ఎ మల్లాది విష్ణు దానిని వ్యతిరేకించటం కేవలం ప్రజలను మభ్యపెట్టడానికేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి నేడు కౌన్సిల్‌లో ఆ అంశాన్ని వాయిదా వేసినట్లు కపట నాటకమాడుతున్నారని విమర్శించారు. ప్రజల ప్రాణాలు ముఖ్యమో, కబేళా ముఖ్యమో తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంఎల్ఎకు, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే డిస్నీలాండ్ స్థలాన్ని ప్రజలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సింగ్‌నగర్, వాంబే కాలనీ, పాయకాపురం ప్రాంతాల అభివద్ధిని కోరుకునే వారందరితో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, నగర నాయకులు కె.దుర్గారావు, సిహెచ్.శ్రీనివాస్, పీర్ సాహెబ్, స్థానిక నాయకులు కె.ఓంకార్, ఎస్‌కె.నిజాముద్దీన్, బి.రాంబాబు, పి.సాంబిరెడ్డి, పి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సత్యబాబుపై వ్యాఖ్యలను మేయర్ ఉపసంహరించుకోవాలి

వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. మేయర్‌కు 50వ డివిజన్‌పై ప్రేమ ఉంటే ఆ డివిజన్ అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేసి, తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కానీ తమ పార్టీ ఫ్లోర్‌లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్‌పై ఓడిపోయి, ప్రజలు ఛీత్కరించిన వ్యక్తిని వెంటేసుకొని డివిజన్లో జరుగుతున్న పథకాల పంపిణీ కార్యక్రమాల వేదికలపై కూర్చోబెట్టుకుంటున్నారని విమర్శించారు. ప్రజలు గెలిపించిన సత్యబాబును కాదని, ఓడిపోయిన వ్యక్తితో సంక్షేమ పథకాలను పంపిణీ చేయించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అవుతుందన్నారు. డివిజన్ ప్రజలను అవహేళన చేయడమేనని తీవ్రంగా మండిపడ్డారు. ప్రజల మధ్య ఉంటూ వారితో మమేకమవుతూ, సమస్యల పరిష్కారంపై పోరాడే బోయి సత్యబాబు గెలిచిన ఈ రెండేళ్ల కాలంలో తన డివిజన్‌కు రూ.4 కోట్ల వరకు నిధులు మంజూరు చేయించుకొని, రూ.3 కోట్ల విలువైన పలు రకాల పనులు జరిగేలా కృషి చేశారని గుర్తుచేశారు. కమ్యూనిస్టుల పాలనలోనే నగరం అభివృద్ధి జరిగిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈ నేపథ్యంలోనే వరుసగా 50వ డివిజన్లో ప్రజలు సిపిఎంను గెలిపిస్తూ వస్తున్నారని అన్నారు. గత రెండేళ్లలో జరిగిన 11 కౌన్సిల్ సమావేశాల్లో 152 ప్రతిపాదనలు, మరో 25 ప్రశ్నలను కౌన్సిల్ దృష్టికి సత్యబాబు తీసుకొచ్చారని తెలిపారు. వీటిని పరిష్కరించలేక, భయపడి మరో 10 ప్రతిపాదనలను అజెండాలోకి రానీయకుండా తొలగించారని విమర్శించారు. కౌన్సిల్‌లో మేయర్ కన్నా సత్యబాబు సీనియర్ అని తెలుసుకుంటే మంచిదన్నారు. మేయర్ తన స్వతంత్రను కోల్పోయి అధికార వైసిపి ఎంఎల్ఎలు, ఆపార్టీ ఫ్లోర్‌లీడర్ కనుసైగల మధ్య కౌన్సిల్ నిర్వహిస్తున్నారని, ప్రజలకు వ్యతిరేకమైన, విఎంసికి నష్టం కల్గించే నిర్ణయాలు చేసుకుంటూ పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా కౌన్సిల్ అజెండాపై చర్చ జరగనీయకుండా మేయర్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజల తరుపున నిజాయితీగా పోరాడే సత్యబాబును అవమానించిన మేయర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో సిపిఎం మాజీ కార్పొరేటర్ జి.ఆదిలక్ష్మి, నాయకులు సూరిబాబు పాల్గొన్నారు.

పంట నష్టం గణన

రైతులు 3.20 హెక్టార్లలోని సుమారు 3.20 లక్షల విలువైన 16 టన్నుల పంటను కోల్పోయారు. పెనుగంచిప్రోలు మండలంలో ఆరుగురు రైతులకు చెందిన 6 హెక్టార్లలోని రూ.6 లక్షల విలువైన 30 టన్నుల పంట నీటి పాలైంది. కంచికచర్ల మండలంలో 35 మంది రైతులకు చెందిన సుమారు 56 హెక్టార్లలోని రూ.56 లక్షల విలువైన 280 టన్నుల పంటకు నష్టం జరిగింది. జగ్గయ్యపేటలో పాక్షికంగా కూరగాయల తోటలకు నష్టం వాటిల్లింది. ఆయా మండలాల్లో ఎక్కువుగా వంగ, బెండ, దోస, బీర, సొరతోపాటు వివిధ రకాల ఆకు కూరల పంటలకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. బాధిత రైతులకు రూ. 23.87 లక్షల వరకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద పెట్టుబడి రాయితీ కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

ఖరీఫ్ ధాన్యం సేకరణకు సన్నద్ధం కావాలి

- ఇన్ఛార్జ్ కలెక్టర్ అపరాజిత సింగ్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఈ ఏడాది ఖరీఫ్ ధాన్యం సేకరణకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్, ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ అధికారులను ఆదేశించారు. వెలగపూడి సచివాలయం నుండి రాష్ట్ర సివిల్ సప్లై స్ కార్పొరేషన్ ఎండి జి. వీర పాండ్యన్, కమిషనర్ అరుణ్ కుమార్ బుధవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి 2023-24 ఖరీఫ్ ధాన్యం సేకరణ ముందస్తు చర్యలపై సమీక్షించారు. ఇన్ఛార్జ్ కలెక్టర్ కలెక్టరేట్ నుండి సంబంధిత అధికారులతో కలసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని కృష్ణజిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ ధాన్యం సేకరణ సన్నదత, కార్యాచరణ ప్రణాళిక ఇంచార్జ్ కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ గత ఏడాది ఖరీఫ్ ధాన్యం సేకరణలో రైతులకు ఎదురైన సమస్యలు, గత అనుభవాలు దష్టిలో ఉంచుకొని ఈ ఏడాది ఆ సమస్యలు పునరావతం కాకుండా రైతుల నుండి సజావుగా ధాన్యం కొనుగోలుకు ముందస్తు చర్యలు చేపట్టి సన్నద్ధం కావాలని అన్నారు. ఈ ఏడాది ఖరీఫ్లో ధాన్యం దిగుబడి అంచనాలు రూపొందించి, అందుకు అనుగుణంగా ధాన్యం సేకరణకు ఆర్ బి కేల వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలు గుర్తించాలన్నారు. ధాన్యం సేకరణ కేంద్రాల్లో అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు కల్పనకు ముందస్తు ఏర్పాట్లు సెప్టెంబర్ 15లోగా చేసుకోవా లన్నారు. సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు ముందస్తుగా నిర్వహించాలన్నారు. 2023-24 ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రక్రియ అక్టోబర్ 1 నుండి 2024 మార్చ్ ఆఖరు వరకు జరుగుతుందన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి పార్వతి, సివిల్ సప్లై స్ డిఎం శ్రీధర్, డిసీఓ ఫణి కుమార్ మార్కెటింగ్ ఎడి నిత్యానందం,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత : ఎంఎల్ఎ

ప్రజాశక్తి పెదపారుపూడి : పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్టు పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ కుమార్ అన్నారు. చిన్న పారుపూడిలో గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముందుగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధి కోసం జగనన్న అందిస్తున్న నవరత్న పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఎంపీపీ గోగం సురేష్, ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి ,తాసిల్దార్ వి నాగభూషణం, గ్రామ సర్పంచ్ నగుళ్ళ శీను, గోళ్ళ సోమేశ్వరరావు పాల్గొన్నారు

టెన్త్, ఇంటర్లలో ప్రవేశాలు : డిఇఓ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సార్వత్రిక విద్యాపీఠం 2023-24 విద్యా సంవత్సరంనకు పదవతరగతి, ఇంటర్మీడియట్ లలో ప్రవేశం కొరకుకు జూలై 27 నుండి ఆగస్టు 31 వరకూ అవకాశము కల్పించారని జిల్లా విద్యాశాఖాధికారి, తాహెరా సుల్తానా తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం, గుంటూరు వారి ద్వారా నడుపబడుచున్న పదవతరగతి, ఇంటర్మీడియట్ తరగతులలో 2023-24 విద్యా సంవత్సరములో ప్రవేశాలకు సంబందించిన గోడ పత్రికలను, కరపత్రికలను బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి, కార్యాలయ సమావేశ హాలులో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ సార్వత్రిక విద్యా పీఠం పరీక్షలలో ఉత్తీర్ణత పొందిన అభ్యర్థుల సర్టిఫికేట్ రెగ్యులర్ సర్టిఫికేట్‌తో సమానమన్నారు. వివిధ కారణాల వల్ల బడి మధ్యలో మానేసినవారు, ఎటువంటి పూర్వ విద్యార్హత లేకపోయినా 14 సంవత్సరాల వయసు నిండిన వారంతా పదవతరగతిలో ప్రవేశం పొందవ చ్చున్నారు. అంతేకాక పదవతరగతి పాస్ అయి 15 సంవత్సరాలు నిండిన వారంతా ఇంటర్మీడియట్ తరగ తులలో ప్రవేశం పొందవచ్చునని తెలిపారు. అభ్యర్థులకు ఏమైన సందేహాలుంటే ఫోన్ నెంబర్ 8008403506ను సంప్రదించాలన్నారు. జిల్లా పరీక్షల విభాగం సహాయ సంచాలకులు యం. డేవిడ్ రాజు, యన్.టి.ఆర్ జిల్లా ఓపెన్ స్కూల్ జిల్లా కో-ఆర్డినేటర్ బాబురావు పాల్గొన్నారు.

రైతులకు రూ.15 వేల నష్టపరిహారం ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే అదుకుని నష్టపరిహరంగా రూ.15వేలు ఇవ్వాలని కోరుతూ టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము అధ్వర్యంలో రైతులతో కలసి ర్యాలీ నిర్వహించి ఆర్‌డివోకు విన్నతి పత్రాన్ని అందజేశారు. బుధవారం స్థానిక బైపాస్‌రోడ్డులోని వెనిగండ్ల రాము కార్యాలయం నుండి నియోజకవర్గ రైతులతో కలసి ఆర్‌డివో కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం రైతాంగ సమాఖ్య నాయకుడు ఎర్నేనేని నాగేంద్రనథ్‌తో కలసి రాము మాట్లాడుతూ 5వందల మిల్లీమీటర్ల వర్షం పడినప్పుడు కంటే ప్రభుత్వం తప్పిదం వల్ల 140 మిల్లీమీటర్ల వర్షానికే భారీ నష్టం జరిగిందన్నారు. రైతులు నష్టపోయిన 15 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం స్పందించిన పాపాన పోలేదన్నారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే రైతులు నష్టపోయారన్నారు. గుడివాడ నియోజకవర్గంలో కాల్వలు,డ్రైనేజీలు వ్యవస్థలను సర్వనాశనం చేశారన్నారు. కౌలు రైతుతో సహా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.15వేలు చొప్పున పరిహారం అందించాలన్నారు. వారంలో చర్యలు తీసుకోకుంటే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తా చంటి, నిమ్మగడ్డ సాయి, కైలే సుబ్బారావు, రాధకృష్ణ, పాల్గొన్నారు.

నాసా ప్రాజెక్టు రూపకల్పనలో ప్రతిభ

ప్రజాశక్తి-గన్నవరం(హనుమాన్ జంక్షన్) : స్థానిక హనుమాన్ జంక్షన్ శ్రీచైతన్య విద్యార్థులు నాసా ప్రాజెక్టు రూపకల్పనలో తమ ప్రతిభను చూపారు. జాతీయస్థాయిలో శ్రీ చైతన్య విద్యార్థులు సెకెండ్ ప్రైజ్ గెలుచుకున్నారు. బుధవారం పాఠశాలలో అభినందన సభను ఏర్పాటు చేసి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. రాజేష్ విద్యార్థులను అభినందించారు. శ్రీచైతన్య పాఠశాల రీజినల్ ఇన్ఛార్జి యస్.పార్థసారథి పాల్గొని ప్రపంచం సాంకేతిక రంగం వైపు అడుగులు వేస్తున్న క్రమంలో ప్రతి ఒక్కరూ సాంకేతిక రంగం పట్ల అవగాహన కలిగి ఉండాలిని విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు,మెడల్స్, మెమెంటోలు బహుకరించారు. ఈ సభలో కో-ఆర్డినేటర్ ఉదయ భాస్కర్, డీన్ రహీమ్ , బ్యాచ్ ఇన్ఛార్జి మురళీకష్ణ , నాసా ఇన్ఛార్జి రమ్య,మౌనిక తదితర ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

వరిగడ్డి లారీ దగ్ధం

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ మండలం నిడుమోలు దగ్గర ప్రధాన రహదారిపై విద్యుత్ వైర్లు తగిలి వరిగడ్డి లోడుతో ఉన్న లారీ అగ్ని ప్రమాదానికి లోనైంది.ఈ ప్రమాదంలో వరిగడ్డి పూర్తిగా కాలిపోగా లారీ పాక్షికంగా కాలింది. బుధవారం జరిగిన ఈ ఘటనపై పామర్రు ఫైర్ ఆఫీసర్ ఎన్. రాంబాబు మాట్లాడుతూ మంత్రి పాలెం నుంచి తరకటూరుకు వరిగడ్డిని లారీ తీసుకెళుతుండగా నిడుమోలు దగ్గరికి రాగానే లారీపై గడ్డి విద్యుత్ వైర్లకు తగిలి మంటలు చలరేగి ప్రమాదం చోటుచేసుకుందన్నారు. ఆస్తి నష్టం 50 వేల రూపాయలుగా ఉంటుందన్నారు.

పోలవరంలో మట్టి తవ్వకాలపై ఫిర్యాదు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం తెంపల్లి పరిధిలో పోలవరం కాలవ మట్టిని మంగళవారం అర్ధరాత్రి వేళలో తవ్వుకు పోతున్న వ్యక్తులపై ఏఈ శ్రీకాంత్ ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎస్సై సూర్య శ్రీనివాస్ దర్యాప్తు చేస్తున్నారు. తెంపల్లి కి చెందిన రాజు, రాంబాబు, మరి కొంతమంది వ్యక్తులు ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అర్ధరాత్రి వేళలో ఏఈ మట్టి తవ్వకం ఏరియాకు రావడంతో కలకలం రేగింది. ట్రాక్టర్లతో డ్రైవర్లు ఫలాయనం చిత్తగించారు. గ్రామానికి చెందిన కొంతమంది ఫిర్యాదు చేయడంతో అధికారులు రాత్రి వేళలో దాడులు చేశారని చెప్తున్నారు. ఏదేమైనా పోలవరం మట్టి తవ్వకాలు మాత్రం ఆగడం లేదు.

'జగనన్న సురక్ష' విజయవంతం

ప్రజాశక్తి-కోడూరు : జులై ఏడో తేదీ నుండి జూలై 27వ తేదీ వరకు కోడూరు మండల వ్యాప్తంగా 11 సచివాలయాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా జరిగిందని కోడూరు మండల పరిషత్ అభివద్ధి అధికారి ఆకుల పాండురంగారావు తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి రాజనాల నాగ రేవతి, గ్రామపంచాయతీ కార్యదర్శులు యలవర్తి, సుబ్రహ్మణ్యేశ్వర రావు, కొక్కిలిగడ్డ ఏడుకొండలు, యక్కటి తాతారావు పాల్గొన్నారు.

పింగళి జీవితం విద్యార్థులకు ఆదర్శం

- ఇన్ఛార్జ్ కలెక్టర్ అపరాజిత సింగ్
- ఘనంగా పింగళి వెంకయ్య 147వ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - మొవ్వ : జాతీయ పతాక సష్టికర్త పింగళి వెంకయ్య 147వ జయంతి వేడుకలు ఆయన స్వగ్రామమైన కష్ణాజిల్లాలోని మొవ్వ మండలం భట్లపెనుమర్రు గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇంచార్జ్ కలెక్టర్, కష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజితా సింగ్ ఈ కార్యక్రమంలో పాల్గొని జెండా రూపకర్తకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు విద్యార్థినీ విద్యార్థులతో మమేకమై ముచ్చటించారు. విద్యార్థులను పింగళివెంకయ్య జీవిత చరిత్రపై ప్రశ్నలు అడిగి సమాదానాలు రాబట్టారు. అలాగే కిషోర బాలికలతో రక్తహీనతపై మాట్లాడి వారికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు సర్పంచ్ మట్టాఇందిర, ఎంపీపీ కొండేటి ఇందిర, తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎండిఓ జి సుధాప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి డేగల ఝాన్సీలక్ష్మి, వీఆర్వో దగాని గోపి (ఇన్ఛార్జ్), హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇదే సమయంలో సామాజిక కార్యకర్త సంగిశెట్టిసాంబశివరావు వద్దనున్న పింగళి వెంకయ్య సామాజిక భవనం సంబంధించిన చిత్రాలతో కూడిన ఆల్బమ్ ను పరిశీలించారు. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా రోటరీక్లబ్ - కూచిపూడి వారి ఆధ్వర్యంలో భట్లపెనుమర్రు గ్రామంలో పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కె. రామాంజనేయులు కార్యదర్శి, సభ్యులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) :** పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకుని బుధవారం కలెక్టరేట్లో ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ కలెక్టరేట్ సిబ్బందితో కలిసి పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ భారత జాతీయ పతాక రూపకర్త, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, గాంధేయవాది, మన తెలుగువారికి కీర్తి పతాకాన్ని జాతీయస్థాయిలో రెపరెపలాడించిన మహనీయుడు మన జిల్లా వాసి కావడం మనకు గర్వకారణం అన్నారు. ఆ మహనీయుని స్మరించుకోవడం మనందరి కర్తవ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, డిఎస్ఓ పార్వతి, వివిధ సెక్షన్ల సూపర్నెంట్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ :** జాతీయ పతాక రూప కర్త పింగళి వెంకయ్య ఆశయాలు భావితరాలకి అందించాలని కృష్ణాజిల్లా రెవిన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు అన్నారు. పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా రవాణా అధికారి పి సీతాపతిరావు, దిశా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజులు బుధవారం స్థానిక చిలకలపూడి పోలీసు స్టేషన్ ప్రాంగణంలోని వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. ఈ సందర్బంగా డిఆర్ఓ మాట్లాడుతూ భారత దేశ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య కష్ణజిల్లా వాసి అవటం మనందరికీ గర్వకారణమన్నారు. జాతిపిత గాంధీ ఆశయాలతో జాతీయ ఉద్యమంలో పాల్గొని, జాతీయ జెండా రూపకల్పన చేసి మన జాతికి అందించిన మహానుభావుడి జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుందా మన్నారు. ఈ కార్యక్రమంలో దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మస్తాన్ ఖాన్ చిలకలపూడి, మచిలీపట్నం, దిశ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** పింగళి వెంకయ్య జయంతిని అవనిగడ్డలో వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పింగళి వెంకయ్య చిత్రపటానికి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, నియోజకవర్గ పార్టీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వర, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, గ్రామ మాజీ సర్పంచ్ నలుకుర్తి పధ్వి రాజు, మాజీ ఉపసర్పంచ్ గాజుల జయ గోపాల్, మండల కో ఆప్షన్ సభ్యులు నజీర్ భాష తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గాంధీ క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పింగళి వెంకయ్య విగ్రహానికి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు. పార్టీ నాయకులు బండి రాఘవ. లుక్కా వెంకట పిచ్చయ్య. బడే సుబ్బారావు. మండలి రామ్మోహన్రావు, ఘంటసాల కన్నయ్య, మెగావత్ గోపి, కోనపరెడ్డి చంద్రశేఖర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** కృష్ణా విశ్వ విద్యాలయ పరిధిలో ఎన్‌సీసీ విభాగం, పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం పింగళి వెంకయ్య జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంను అసోసియేట్ ఎన్‌సీసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డి రామశేఖర్‌రెడ్డి నేతత్వంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథుగా విచ్చేసిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డా.అర్ విజయ కుమారి మాట్లాడుతూ జాతయ జెండా రూపకర్త అయిన .పింగళి వెంకయ్య గురించి వారి యొక్క గొప్ప తనాన్ని గురించి వివరించారు. **ప్రజాశక్తి-గన్నవరం :** ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయంలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు నిర్వహించారు. అధ్యక్షులు వి.సరోజినీ, ఎండిఒ జి.ఎస్.వి శేషగిరిరావు ఇఒపిఆర్ ఎం.అమీర్ బాష , మండల విద్యాశాఖాధికారి -2 సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పింగళి చిత్రపటానికి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, కార్యదర్శి పేర్ని మాధవేంద్రరావు, పంచాయతీ సిబ్బంది సచివాలయం ఉద్యోగులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పింగళి వెంకయ్య స్వగ్రామం యార్లగడ్డలో పంచాయతీ కార్యదర్శి కొండవీటి మహేష్ సచివాలయం సిబ్బంది ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే చల్లపల్లి జడ్పీహెచ్ఎస్ ప్రాంగణంలో గల విగ్రహానికి సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీర్ రిజ్వాన్, బిఎస్ఐ జిల్లా కోశాధికారి చోడాబత్తిన ఆదినారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండేటి భాస్కరరావు, మాజీ ఎంపీటీసీ జగ్గవరపు బాబురావు,కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు షేక్ మహబూబ్ సుభాని పాల్గొన్నారు.


మొవ్వలో నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జ్ కలెక్టర్, తదితరులు


మచిలీపట్నంలో నివాళులర్పిస్తున్న డిఆర్ఒ తదితరులు

మణిపూర్‌లో శాంతికి చర్యలు తీసుకోండి

• ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు • వాయిస్ ఆఫ్ యూత్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

ప్రజాశక్తి-విజయవాడ: మణిపూర్‌లో శాంతి భద్రతలను కాపాడాలని, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని కోరుతూ బుధవారం బిఆర్‌టిఎస్ రోడ్డులోని మధురానగర్ జంక్షను నుండి ఫుట్ జంక్షన్ వరకు వాయిస్ ఆఫ్ యూత్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు, ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ, ఇతర ప్రజాసంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ మణిపూర్‌లో మూడు మాసాలుగా జరుగుతున్న మారణకాండను నివారించడంలో కేంద్రం-రాష్ట్రంలోని బిజెపి డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. రెండు తెగల మధ్య శాంతిని నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే కదిలి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఘర్షణలను నివారించడంలో ఘోరంగా విఫలమైన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని తక్షణమే బర్తరఫ్ చేయాలని కోరారు. అక్కడ ప్రజల హక్కులు ఉల్లంఘించబడ్డాయని, శాంతి భద్రతలను పరిరక్షించకపోతే సుప్రీం కోర్టు నేరుగా జోక్యం చేసుకోవాల్సి వస్తోందని చెప్పడాన్ని బట్టి పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుస్తుందన్నారు. ఈ ఘర్షణలలో అనేక మంది మరణించారని, పదులు సంఖ్యలో మహిళలు అత్యాచారానికి గురయ్యారని, వందల సంఖ్యలో గృహాలు కాలి బూడిద అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి మాట్లాడుతూ మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించటమేనా దేశభక్తి అని బిజెపి ప్రశ్నించారు. మహిళలపై అత్యంత హేయంగా దాడులు చేస్తూ, వారిని అన్ని విధాలుగా హింసిస్తున్నారని పేర్కొన్నారు. డివైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ మణిపూర్ ఘటనలను నివారించడంలో ఘోరంగా విఫలమయిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఒక్క క్షణం కూడా పాలించే అర్హత లేదని దుయ్యబట్టారు. దేశ వ్యాప్తంగా అందరూ ఏకమైన మణిపూర్ ఘటనలను నివారించి, శాంతిని నెలకొల్పేందుకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మతాల, తెగల మధ్య చిచ్చు పెట్టి, దానిలో రాజకీయలబ్ధి పొందాలని మతోన్మాద బిజెపి చూస్తుందని, దీనిని ప్రతి పౌరుడు తిప్పికొట్టాల్సి ఉందని అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ కులం,మతం పేరుతో గిరిజనులపై దాడులు చేయడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు కె సరోజ, నాయకులు ఝాన్సీ, షకీల, ఆషా, డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు పి.కృష్ణ, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం సోమేశ్వరరావు, సిహెచ్ వెంకటేశ్వరరావు, డివైఎఫ్‌ఐ నాయకులు ఎస్‌కె నిజామ్ తదితరులు పాల్గొన్నారు.



బిఆర్‌టిఎస్ రోడ్డులో ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు

ర్యాపిడ్ చెస్ టోర్నీలో జితేష్ ప్రతిభ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: మస్తానయ్య ర్యాపిడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్‌లో నగరానికి చెందిన యస్.ఆర్.ఆర్. చెస్ కోచింగ్ అకాడమి విద్యార్థి జితేష్ నాగ్ మునగాల 5 పాయింట్లు సాధించి బెస్ట్ అన్ రేటెడ్ కేటగిరిలో నాల్గవ స్థానం సాధించాడని అకాడమి డైరెక్టర్ పి.రేణుకా, అకాడమి చీఫ్ కోచ్ యన్.యం.ఫణికుమార్ తెలిపారు.




నగరంలోని యస్.ఆర్.ఆర్. చెస్ అకాడమి నందు మంగళవారం ప్రతిభ కనపరచిన విద్యార్థిని అభినందించారు. ఈసందర్భంగా కోచ్ ఫణికుమార్ మాట్లాడుతూ జులై నెలలో నెల్లూరులో జరిగిన మస్తాయన్య ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్‌లో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఈటోర్నమెంట్‌లో జితేష్ పాల్గొని ప్రతిభ కనపరచి 1210 రాపిడ్ రేటింగ్ పాయింట్లు సాధించి ఇంటర్నేషనల్ చెస్ ప్లేయర్ హెూదాను కైవశం చేసుకున్నాడని తెలిపారు. జితేష్ నాగ్ నగరంలోని డిల్లీ పబ్లిక్‌స్కూల్ నందు 9వ తరగతి చదువుతున్నాడని తెలిపారు. భవిష్యత్తులో జితేష్ మరిన్ని పతకాలు సాధించి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ఈసందర్భంగా పలువురు క్రీడాకారులు అభినందించారు.

హిమాలయ క్యాంపెయిన్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: 'ది ఓజీ పింపుల్ సొల్యూషన్' అనే తాజా క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు హిమాలయ సంస్థ సిఇఓ ఎంఎస్ కుమార్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో బుధవారం క్యాంపెయిన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక చర్మ సంరక్షణ, పింపుల్స్ నివారణ అంశంలో అసలైన ఒరిజినల్ ఇన్‌ఫ్లుయెన్సర్లుగా తల్లుల పాత్రను హిమాలయ ఈ క్యాంపెయిన్‌లో హైలైట్ చేస్తుందని అన్నారు.

నిష్పక్షపాతంగా ఓటర్ల జాబితా పరిశీలన : జెసి

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లా వ్యాప్తంగా ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలన విజయవంతంగా నిర్వహిస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల జాబితా పరిశీలనపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఓటర్ల జాబితా పరిశీలనలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ దష్టికి తీసుకువచ్చిన సమస్యలను తప్పక పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గాల వారీగా బూత్ స్థాయి అధికారులు (బిఎల్వోలు) డోర్ టు డోర్ పరిశీలన విజయవతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. జిల్లాలో 7 లక్షల కుటుంబాలు ఉన్నాయని, ప్రస్తుత జాబితా ఆధారంగా 16 లక్షల ఓటర్లు నమోదై ఉన్నారని తెలిపారు. సర్వే ప్రక్రియకు రాజకీయ పక్షాలవారు అధికారులకు సహకరించాలని కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ఈనెల 21వ తేదీతో సర్వే ప్రక్రియను ముగించకుండా మరి కొంత కాలం పెంచేలా ఎన్నికల సంఘం దృష్టికి తీసుకురావాలని, బిఎల్‌వోలు, క్షేత్రస్థాయి డోర్ టు డోర్ వెరిఫికేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని మరి కొంత ముందుగా అందించాలని జెసిని కోరారు. ఈసమావేశంలో డిఆర్వో కె. మోహన్ కుమార్, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, బిజెపి, వైసిపి, టిడిపి, బిఎస్‌పి ప్రతినిధులు బొర్రా కిరణ్, పి.ఏసుదాస్, డివి.కృష్ణ, ఎన్.వీరభద్రరావు, ఎ.రాజేష్, వై.ఆంజనేయరెడ్డి, ఎల్.శివరాం ప్రసాద్, ఎన్.రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.


రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న జెసి

'ఆయుష్'లో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ
నగరానికి చెందిన ఆయుష్ హాస్పటల్‌లో 56 సంవత్సరాల వ్యక్తికి అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు హాస్పటల్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ సాయి పవన్ తెలిపారు. రింగురోడ్డు వద్ద గల ఆసుపత్రిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 56 సంవత్సరాల వయసు గల వ్యక్తి చెట్టుపై నుండి పడిపోవడంతో ఛాతీలో పక్కటెముకల వద్ద గాయమైందన్నారను. తరువాత అతనిని ఆయాసం, విపరీతంగా రావడంతో వేరో ఆసుపత్రిలో చికరిత్స పొందారన్నారు. ఊపిరిత్తుల చుట్టూ గాయం వలన పొరలు దెబ్బతినడంతో తీవ్ర ఇబ్బంది పడుతూ తమ ఆసుపత్రికి వచ్చారన్నారు. వెంటనే ఎమర్జెన్సీకి తీసుకుని సిటి స్కాన్‌లనో ఊపిరితిత్తుల పొరల వద్ద 5వ పక్కటెముక వద్ద కొన్ని తేడాలను గమనించినట్లు తెలిపారు.



ఆయుష్ హాస్పటల్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ సాయి పవన్, కార్డియోథొరాసిక్ అనస్థీషియా టీమ్, పల్మనాలజిస్టు డాక్టర్ ఎం.ఎస్.గోపాలకృష్ణల టీమ్ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. ఊపిరితిత్తుల పొరలు పక్కటెముకల కండరాల వద్ద ఒక దానితో ఒకటి అతుక్కుపోయి శరీర భాగాలు గమనించి వాటిని విడతీసి నట్లు తెలిపారు. ఈదశలో ఊపిరితిత్తుల వద్ద వెదురు ముక్కలను ఉండటం గమనించి వాటిని విజయవంతంగా శస్త్ర చికిత్స ద్వారా బయటకు తీసినట్లు తెలిపారు. ఇటువంటి క్లిష్టతరమైన శస్త్ర చికిత్స వియవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.



మహనీయుడు పింగళి వెంకయ్య

ప్రజాశక్తి-విజయవాడ : తెలుగు వారి కీర్తి పతాకాన్ని ప్రపంచస్థాయిలో చాటిన మహనీయుడు పింగళి వెంకయ్య అని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. బందరు రోడ్డులోని బాపూ మ్యూజియంలో బుధవారం జరిగిన పింగళి వెంకయ్య 145వ జయంతి వేడుకలలో క్రీడలు, యువజన సేవలు పురావస్తు శాఖ కమిషనర్ డాక్టర్ జి.వాణిమోహన్, ఎంఎల్‌ఎ విష్ణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మ్యూజియం ఆవరణలోని ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు.

కిడ్నీ మార్పిడి కేసులో నలుగురు అరెస్టు : ఏసిపి

ప్రజాశక్తి-భవానీపురం: కిడ్నీ మార్పిడి కేసులో నలుగురు నిందితులను భవానీపురం పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం భవానీపురం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెస్ట్ జోన్ ఏసీపీ డాక్టర్ కె. హనుమంతరావు వివరాలను వెల్లడించారు. ఈ కేసులో భవానీపురంకు చెందిన కాటి కార్తీక్, కాటి నాగమణి, తమ్మిశెట్టి వెంకటయ్య , వనమాల కనకమహాలక్ష్మీలను అరెస్టు చేశారు. కార్తీక్ తాపీ పనులు చేసుకుంటూ జీవనం సాగిచేంవాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో తనకు తెలిసిన వారి ద్వారా కిడ్నీ మార్పిడిలో మధ్యవర్తిగా వ్యహరించే బాబూరావును పరిచయం చేసుకున్నాడు. అతని వద్ద కొన్ని రోజులు జీతంకు పనిచేశాడు. ఈ క్రమంలో ఆస్పత్రిలో పనిచేసే ఒక వ్యక్తి ద్వారా దీపక్ రెడ్డి (కిడ్నీ రిసీవర్)ని పరిచయం చేసుకుని కిడ్నీ ఇచ్చినందుకు గాను రూ.29 లక్షలు ఒప్పందంగా కుదర్చుకున్నాడు. తనకు తెలిసిప కనకమహాలక్ష్మీని సంప్రదించాడు. గాడు చిన్నా అను మహిళకు ఎక్కువ డబ్బులు వస్తాయని మాయ మాటలు చెప్పి కిడ్నీ ఇవ్వడానికి ఒప్పంచారు. దీనికి గాను ఆ మహిళాకు రూ.80 వేలు నుండి రూ.లక్ష వరకు తీసుకుంది. వైద్య ఖర్చులకు రూ.3.50లక్షలు తీసుకున్నారు. దీపక్‌రెడ్డికి తనకు అన్నయ్య అవుతాడని తప్పుడు పత్రాలను సృష్టించి ఆర్జీ పెట్టుకున్నారు. అదేవిధంగా రెండు నెలల క్రితం


సమావేశంలో మాట్లాడుతున్న వెస్ట్ జోన్ ఏసిపి హనుమంతరావు

మరోక మహిళ సత్యవతి (కిడ్నీ రిసీవర్) కిడ్నీ కావాలని బాబూరావును ద్వారా కార్తీక్‌కు పరిచయమైన రాజేశ్వరి అనే మహిళ ద్వారా కార్తీక తన భార్య నాగమణి ద్వారా ఇంటి పక్కన నివాసించే తమ్మిశెట్టి వెంకయ్యతో విషయం చెప్పి భార్యకు మాయమాటలు చెప్పి కీడ్నీ మార్పిడికి ఒప్పంచాడు. ఈ క్రమంలో కిడ్నీ ఇచ్చేందుకు ఫ్యామిలీ సర్టిఫికెట్, రెసిడెన్స్ తప్పుడు పత్రాలతో ఆర్జీ పెట్టారు. ఈ పత్రాలపై అనుమానం వచ్చిన పశ్చిమ తహసిల్దార్ లక్ష్మి భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేసిన పోలీసులు కిడ్నీ రాకెట్ వ్యవహారాన్ని గుట్టురట్టు చేసి నలుగురుని భవానీపురం షాదీఖానా వద్ద అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు ఎసిపి హనుమంతరావు తెలిపారు. ఈ సమావేశంలో భవానీపురం సీఐ అబ్దుల్ సలాం, ఎస్సైలు రామారావు, లలాం ప్రసాద్ పాల్గొన్నారు.

తల్లిపాలు శ్రేయస్కరం

పోస్టర్ ఆవిష్కరణలో జెసి సంపత్

ప్రజాశక్తి-విజయవాడ: బిడ్డకు పాలివ్వడం తల్లీబిడ్డలు ఇద్దరికీ ప్రయోజన కరమని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాలకు సంబంధించిన గోడపత్రికను బుధవారం జెసి సంపత్ కుమార్, ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి విడుదల చేశారు. అనంతరం జెసి మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతపై పాఠశాల స్థాయిలో క్విజ్, వ్యాస రచన, పెయింటింగ్ పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రసంశ పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్లు బెల్లం దుర్గ, ఆవుతు శ్రీ శైలజారెడ్డి, గౌడ కార్పొరేషన్ చైర్మన్ శివరామకృష్ణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ జమలపూర్ణమ్మ, వర్క్‌బోర్డు చైర్మన్ షేక్ గౌస్ మోహిద్దీన్, ఐసిడిఎస్ ఆర్‌జెడి ఉమారాణి, రిజనల్ ఆఫీసర్ వి.సాయిబాల పద్మ, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ జి.ఉమాదేవి, సిడిపివోలు జి. మంగమ్మ, కె.నాగమణి పాల్గొన్నారు.